
Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

బుధవారం, 10 జూలై 2024

పేజీలు : 05

## బాలిక అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లితండ్రులు

ఎల్లారెడ్డి, జులై 9, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన బాలిక వయసు 20, ఈనెల 8వ తేదీన ఉదయం 8.40 గంటల నుండి కనిపించడం లేదని, ప్రతిరోజు లాగే సోమర్పెట్ క్రాస్ రోడ్ తాను చదివే మోడల్ కళాశాలకు వెళ్తానని చెప్పి వెళ్లిందని, సాయంత్రం కళాశాల నుండి బాలిక ఇంటికి తిరిగి రాక పోవడంతో తన కుటుంబ సభ్యులు బాలిక కోసం తెలిసిన వారి వద్ద, చుట్టుపక్కల వెతకగా తులసి ఆచూకీ దొరకలేదు. కళాశాలకు వెళ్లి ఉపాధ్యాయులను అడగగా బాలిక కళాశాలకు రాలేదని కళాశాల సిబ్బంది తెలిపారు. ఈ విషయమై బాలిక తండ్రి సంతోష్ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.



## కామారెడ్డి ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 09

కామారెడ్డి నియోజకవర్గంలోని గతంలో దరఖాస్తు చేసుకున్నటువంటి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంగళవారం రోజు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ఈ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ., కామారెడ్డి నియోజకవర్గంలోని ఎవరైనా లబ్ధిదారులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. అర్హులైన లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ తో పాటు కౌన్సిలర్లు పాత శివ కృష్ణమూర్తి, మోటూరి శ్రీకాంత్ గుప్తా ,ఆఫీస్ లడ్డు, కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రవీందర్ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# సంచలనం రేపిన ఏటీఎం దొంగతనం

- పోలీసుల పెట్రోలింగ్ వ్యవస్థ అస్తవ్యస్తం ఆపై శాంతి భద్రతల నిఘాలో నిర్లక్ష్యం.
- ఈ వ్యవహారంపై బ్యాంకు అధికారి, బిచ్కుంద ఎస్సై వివరణ లో భారీగా వ్యత్యాసాలు.
- ముందుగా మేమే సమాచారం ఇచ్చామంటూ పోలీసులు, తమ బ్యాంకు ఉన్నతాధికార వర్గాల ద్వారానే సమాచారమిచ్చామని బ్యాంకు అధికారి వివరణలు.
- ముందు రోజు అక్రమ ఇసుక రవాణా విషయంలో చూపిన శ్రద్ధ ఏటీఎం దొంగతనం విషయంలో చూపకపోవడం పై సందేహాలు.
- పోలీసు నిఘా కెమెరాలను వదిలి ప్రైవేట్ నిఘా కెమరాలపై ఆధారపడ్డ స్థానిక పోలీసులు




బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 9

బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక బాన్సువాడ బిచ్కుంద ప్రధాన రహదారిలో ఉన్నటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఏటీఎం నే దొంగలు అతి తెలివిగా ఏటీఎం మిషన్ నే ఎత్తుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్బిఐ ఎటిఎం మంగళవారం వేకువజామున సుమారు 3 గంటల ప్రాంతంలో దుండగులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ఏటీఎం మెషిన్ ని ఎత్తుకెళ్లిన విషయమై స్థానిక ఎస్బిఐ ఏటీఎంలో ఏర్పాటు చేసిన అతి రహస్య కెమెరాలు రికార్డు అయింది. ఈ విషయమై సదరు ఏటీఎంకు అనుసంధానంగా ఉన్నటువంటి అలారం ఎస్బిఐ ఎటిఎం మెయిన్ బ్రాంచ్ కు సంకేతాలు పంపిన క్రమంలో అప్రమత్తమైన బ్యాంకు సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చి ఘటన స్థలానికి చేరుకున్న క్రమంలో కేవలం 15 నుండి 20 నిమిషాల వ్యవధిలోనే సదరు దోపిడీకి పాల్పడిన దొంగలు దొరక్కుండా ఏటీఎంతో సహా పరారి అయినట్లు బ్యాంకు వర్గాలు తెలిపాయి. కానీ ఈ విషయమై స్థానిక పోలీసులు మాత్రం తమకు అందిన సమాచారం మేరకు తమకు రహస్యంగా సమాచారం అందడంతో బ్యాంకు మేనేజర్ను అప్రమత్తం చేసి పెట్రోలింగ్ సిబ్బందితో చేరుకునే లోపున అగంతకులు పరారయ్యారని బ్యాంకు మేనేజరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏటీఎం మెషిన్ తో సహా అందులో ఉన్నటువంటి మూడు లక్షల 95 వేల రూపాయల నగదు దోపిడీకి గురైనట్లు ఫిర్యాదు అందిందని ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం అని తెల్పడం గమనించదగ్గ విషయం. సదరు ఏటీఎం చోరీ జరిగిన విషయమై హుటాహుటిన తెలుసుకున్న బాన్సువాడ డి.ఎస్.పి సత్యనారాయణ ఘటన స్థలానికి చేరుకొని ఏటీఎం చోరీకి గురైన తీరును పరిశీలించారు. ఆపై స్థానిక సీఐ జగడం నరేష్ సైతం బ్యాంకు మేనేజర్ తో సంప్రదించి ఈ విషయాలపై ఆరా తీశారు కానీ గమనించదగ్గ విషయం ఏంటంటే మండల కేంద్రానికి సుమారు 8 కిలోమీటర్ల మేర దూరంలో ఉన్నటువంటి హాస్టల్ ఇసుక క్వారీ లో ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో గొడవలు జరుగుతున్నాయన్న విషయమై అప్పటికప్పుడే సిబ్బంది చేరుకొని అక్కడున్న ఇసుక వాహనాలను రాత్రికి రాత్రి తరలించి వేసి, ఆపై ఘర్షణ వాతావరణంనికి సంబంధించిన వీడియోలను రహస్యంగా చిత్రీకరించి మరుసటి రోజు అయినటువంటి సోమవారం ఒక్కొక్కరిని పిలిపించుకొని రహస్యంగా విచారణ చేయడంలో చూపిన శ్రద్ధ రోజువారి పెట్రోలింగ్లో భాగంగా సదరు ఏటీఎం చోరీకి గురైన ప్రాంతం కేవలం 500 మీటర్ల దూరంలో ఉన్నప్పటికీ ఎందుకు సకాలంలో చేరుకోలేక పోయారునన్న సందేహాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. గతంలో బిచ్కుంద పోలీస్ స్టేషన్లో వీధి నిర్వహణ చేసినటువంటి ఎస్సై నరేందర్ హయాంలో పలువురి వ్యాపారస్తులు ప్రజల స్వచ్ఛంద సహాయ సహకారాలతో ఏర్పాటు చేసినటువంటి పోలీసు నిఘా కెమెరాల వ్యవస్థ ఎందుకు పనిచేయడం లేదు మరి వాటి పనితరంపై ఎందుకు నేటి పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించలేదు ఏమో కానీ ఏ దొంగతనం కేసు చేదించాలన్న ప్రైవేటు సీసీ కెమెరాల పైనే ఆధారపడేలా సదరు ఏటీఎం దొంగతనం విషయంలోను బ్యాంకుకు సంబంధించిన సీసీ కెమెరాల పైనే పోలీసులు ఆధార పడడం గమనించదగ్గ విషయం. ఇదిలా ఉంటే గత రెండు నెలల క్రితం నుండి పలు వార్త కథనాలు సోషల్ మీడియా నుండి మొదలుకొని ఆయా పత్రికల్లో నిఘా కెమెరాల పనితీరుపై వార్త కథనాలు ప్రచురితమై అప్రమత్తత అయ్యేవిధంగా కథనాలు వచ్చిన స్థానిక పోలీసులు అయినటువంటి ఇప్పటి పోలీసు ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించకపవడంతో పాటు విధి నిర్వహణలో వారు చూపిన నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపించేలా ఏకంగా దొంగతనాల నుండి మొదలుకొని అర్ధరాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణాలు జరుగుతున్న పోలీసు అధికార వ్యవస్థ మండలంలో దారి తప్పేలా తప్పటడుగులు వేస్తున్న విషయమై జిల్లా పోలీసు ఉన్నతాధికారుల మొదలుకొని రాష్ట్ర స్థాయి పోలీసు ఉన్నతాధికారులు సైతం ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించి పోలీసు సిబ్బంది వైఫల్యం తీరుపై శాఖపరంగా కఠిన చర్యలు తీసుకొని శాంతి భద్రతల పర్యవేక్షణ ముమ్మరం చేయాలని పలువురు మండల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# బాలసదనం చిన్నారులతో భాగస్వాములు కావాలి.

## వారికి చేతన అందించాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జూలై 09**

బాలసదనం చిన్నారులతో తమ సంతోషాలను జరుపుకోవాలని, వారికి ఆనందాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సన్మానం దాతలకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గల బాలసదనములు ఆకస్మికంగా తనిఖీలు సందర్శించి బాలసదనంలోని అన్ని గదులను పరిశీలించారు. ఈ సందర్బంగా బాలికలతో మాట్లాడుతూ., వారికి కల్పించిన వసతులను, ఇస్తున్న ఆహారం, చదువుకోవడానికి కల్పించిన అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. అపరిశుభ్రత వాతావరణంలో వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిసరాలను ఎప్పుడు శుభ్రం చేస్తూ బాలసదనం మొత్తం క్లీన్ గా ఉంచాలని అన్నారు. విద్యుత్ సమస్య లేకుండా చూడాలని అన్ని ఫ్యాన్లు పనిచేసేలా రిపేర్ చేయాలనే ఆదేశించారు. విద్యార్థులు మరియు ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్ను పరిశీలించి, చాలా రోజుల నుండి విదులకు హాజరుకాని అవుట్సోర్సింగ్ అటెండర్ హేమలతను విధుల్లో నుంచి తొలగించాలని, నిరంతరం సీసీ కెమెరా పనిచేయాలని, బాలసదనం సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని, నైట్ వాచ్మెన్ కచ్చితంగా సాయంత్రం నాలుగు గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు బాలసదనంలోనే ఉండాలని, నిర్దేశించిన మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఫ్రెష్ గా అందించాలని బాలసదనం సూపర్డెంట్ సంగమేశ్వరుని కి ఆదేశించారు. రీడింగ్ రూమ్ను పరిశీలించి., చిన్నారులు చదువుకునేందుకు కచ్చితంగా ఉపయోగించాలని అన్నారు. కుట్టు శిక్షణ నేర్పేందుకు ప్రత్యేక సిబ్బంది ఉన్నందున బాలికలను కుట్టు శిక్షణ ఇప్పించాలని, చదువుతోపాటు పిల్లలకు ఆటలాడించాలని, అప్పుడప్పుడు పార్కులకు లేదా ఇతర విహారయాత్రలకు తీసుకెళ్లాలని అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు వచ్చే అన్ని కాల్స్ కు రెస్పాండ్ కావాలని అన్నారు. దాతలు ఎవరైనా డిసిపిఓ నెంబర్ 9492475105 ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కామారెడ్డి ఆర్డీవో రంగనాథ్ చారి, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, సిడబ్ల్యుసి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, డిసిపిఓ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పునూతల రాఘవులకు ఘన నివాళులు..



**బోధన్, జులై 9, సూర్య మేజర్ న్యూస్**

నిజాంషుగర్ రక్షణ కమిటీ కన్వీనర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ఉప్పునూతల రాఘవులు 5వ వర్ధంతి సందర్భంగా బోధన్ పి.ఆర్.టీ.యు భవన్ వద్ద రాఘవులు చిత్ర పటానికి పూల దండ వేసి ఘన నివాళులు అర్పించారు. రెండు నిముషాలు మౌనం పాటించి రాఘవులు ఆశయా సాధనకై ముందుకు సాగుతామని కార్యక్రమం లో పాల్గోన్న నాయకులు తెలిపారు. వామపక్ష పార్టీల నాయకులు, నిజాంషుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, జర్నలిస్టులు, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడపాలని, అక్రమ లే ఆఫ్ ఎత్తివేయాలని సుమారు నాలుగు సంవత్సరాలు బోధన్ కేంద్రం గా అలుపెరుగని పోరాటం నడిపిన వ్యక్తి రాఘవులు అని కోనియాడారు. బోధన్ ప్రాంత రైతాంగం గురించి, కార్మికుల గురించి నిరంతరం తపన పడే వాడని పేర్కోన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడిపితే బోధన్ ప్రాంతం అభివృద్ధి లో జిల్లా లో అగ్రభాగన ఉండేందని ఆశించాడని పోరాటాలు నడిపారని గుర్తు చేసుకున్నారు. నిరంతరం ప్రజల కోసం అలోచించే వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారని అందులో రాఘవులు అగ్రభాగన ఉంటారని తెలిపారు. తెలంగాణ తోలి ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలను విస్మరిస్తుంటే ఆవేదన చెందారని, పోరాటలే సమస్యల పరిష్కారానికి మార్గం అని నమ్మి పోరు బాట లో చివరి దాకా నడిచిన చిరస్మరణీయుడు రాఘవులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, వామపక్ష పార్టీల నాయకులు పి వరదయ్య, మల్లేష్, గంగాధరప్ప, శంకర్ గౌడ్, ఏశాల గంగాధర్, సురేష్, కంజర భూమయ్య, సుధాకర్, వెంకటేశ్వర్లు, కార్మిక నాయకులు ఉపేందర్, రవి శంకర్ గౌడ్, శ్రీనివాస్, బాలకృష్ణ, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గడ్డం గంగులు, సీనియర్ జర్నలిస్టు బలరామరాజు, విద్యార్థి సంఘాల నాయకులు నాగరాజు, సంజయ్, రాజన్న, పడాల శంకర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

- హైమాస్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే
- పాన్ షాపులపై పోలీసుల దాడి
- గుట్కా పొగాకు ఉత్పత్తుల స్వాధీనం
- స్కూల్ బస్సు డ్రైవర్లకు నేడు అవగాహన కార్యక్రమం
- బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది.
- ఇసుక క్వారీ లో ఘర్షణ వాతావరణం
- నిర్వాహకుల ఆగడాలను నిరసిస్తూ వారికి చెందిన తాత్కాలిక గుడిసె దగ్ధం

(వివరాలు లోపలి పేజీలో...)

### వర్షాభావ పరిస్థితుల వల్ల

## ఆరుతడి పంటలను వేసుకోవాలి.

**బిక్కనూర్, జూలై 09, సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుతం వానాకాలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృశ్య రైతులు ఆరు దాడి పంటలను వేసుకోవాలని, మండల వ్యవసాయ అధికారిని రాధారెడ్డి చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బోరు బావుల కింద వరి సాగు చేసుకోవాలని, ఇతర ప్రాంతాలలో ఆరుతాడి పంటలను వేసుకోవాలని సూచించారు. అంతకుముందు వీడియో కాన్ఫిరెన్స్ లో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ గొన్య నాయక్, డాక్టర్ మాధవి రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినోద్, రజిత, ఆనంద్, రవి, అఖిల రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టంపై ప్రత్యేక బోర్డుల ఏర్పాటు చేయాలి.

## రాష్ట్ర డైరెక్టర్ సలీం

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జులై 09**

సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో పగడ్బందీగా అమలు చేయాలని, బుధవారం రోజున కామారెడ్డి ఆర్ డి ఓ కార్యాలయంలోని ఏఓ నర్సింలు కు వినతి పత్రం అందజేసిననట్లు సహ చట్ట పరిరక్షణ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ సలీం మాట్లాడుతూ., 12 అక్టోబర్ 2005లో వచ్చిన ఈ చట్టాన్ని చాలా వరకు ప్రభుత్వ కార్యాలయంలో బోర్డు లేవని తెలియజేస్తూ ఈ సందర్భంగా స్థానిక ఆర్.డి. ఓ పేరు మీద ఏవో నర్సింలుకి వినతి పత్రం అందజేయడం జరిగినది. వెంటనే బోర్డులను ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందని జూన్ అధ్యక్షులు సిర్నా పల్లి ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహ చట్ట పరిరక్షణ కమిటీ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అలీముద్దీన్ మరియు మొహమ్మద్ సాధకలి, ప్రతినిధులు షేక్ మదర్ భాష, నరసింహ చారి, మహమ్మద్ లతీఫ్టీన్, జిల్లా జాయింట్ సెక్రెటరీ సంకి రతన్, సంతోష్, అన్వర్ గౌరీ, ఆకుల లింగం, రాజయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## హైమాస్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సదాశివనగర్, జూలై 9, సూర్య మేజర్ న్యూస్**

సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో మంగళవారం హైమస్ లైట్లను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు ప్రారంభించారు. ఆయనకు నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు అరిగే గణేష్, ఏఎంసి వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు భాగయ్య, ఎల్లారెడ్డి యూత్ అధ్యక్షులు సంపత్ గౌడ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే మదన్మోహన్



**ఎల్లారెడ్డి, జులై 9, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లారెడ్డి పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులను మంగళవారం ఎమ్మెల్యే మదన్మోహన్రావు పరిశీలించారు. గత ప్రభుత్వం చెరువు కట్టపై పార్కు మరియు వాకింగ్ ట్రాక్, లైటింగ్, ఇతర అభివృద్ధి పనులను చేసి పర్యాటక కేంద్రంగా చేయాలని నిర్వహిస్తున్నారు. ఈ పనులను సాకాలంలో నిర్వహించకపోవడం వల్ల పనులు పెండింగ్లో ఉన్నాయని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నాడని ఎమ్మెల్యే మంగళవారం చెరువు కట్ట పనులను పరిశీలించారు. ఇరిగేషన్ అధికారి డి ఈ వెంకటేశ్వర్లు పనుల పురోగతిపై ఎమ్మెల్యే కు వివరించారు. ఎమ్మెల్యే వెంటనే స్థానిక కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్, కుడుముల సత్య నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరిఫ్, చెన్న లక్ష్మణ్, సామెల్, తిరుపతి తదితరులు ఉన్నారు.





# ఇసుక క్వారీ లో ఘర్షణ వాతావరణం

- నిర్వాహకుల ఆగడాలను నిరసిస్తూ వారికి చెందిన తాత్కాలిక గుడిసె దగ్ధం
- రోడ్డు పొడుగునా రోడ్డు కిరువైపులా లారీలను నిలుపుతున్న వైనం
- బిచ్కుంద పోలీసుల చెంతకు చేరిన ఇసుక పంచాయతీ



రోడ్డు పొడుగునా ఆగిన లారీల దృశ్యం

**బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూలై 9**

బిచ్కుంద మండల పరిధిలోని మంజీరా ఇసుక పరివాహక ప్రాంతాల నుంచి అనుమతుల మాటున కొనసాగుతున్న ఇసుక రవాణా పచ్చని పల్లె వాతావరణం కలుషితం చేసేలా గ్రామస్తుల మధ్య చిచ్చు పెడుతూ ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ పల్లెల్లో అశాంతులు సృష్టిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే బిచ్కుంద మండలంలోని స్థానిక హసుగుల్ మంజీరా ప్రాంతంల ఇసుక క్వారీలో వ్యవసాయ భూముల్లోన ఇసుక మేటల తొలగింపు మాటున అనుమతులు పొందిన ఇసుక క్వారీ లో పెద్ద ఎత్తున సామర్థ్యానికి మించి భారీ వాహనాలలో పెద్ద ఎత్తున ఇసుక తరలింపులు చేపడుతూ రోడ్డుకి ఇరువైపులా భారీ వాహనాలు నిలుపుదల చేయడంతో రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితులు దాపురించడంతోపాటు పచ్చని పంట చేలు లారీల రవాణా దాటికి ఏర్పడే దమ్ము దూళి తో కూడిన వాయు కాలుష్యంతో అప్పుడే మొలక దశలో ఉన్న పంటలు పాడయ్యే ప్రమాదం పొంచి ఉందని అంతేకాకుండా వే బిల్లులు ఉండి కొంత మొత్తంలో వాహనాలు తరలుతుంటే వేబిల్లులు లేకుండా భారీగా పెద్ద మొత్తంలో వాహనాలు ఇసుకను తరలిస్తూ పల్లె ప్రాంతాల్లో సమయం సందర్భం లేకుండా అవసరమైతే అర్ధరాత్రి వరకు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయమై స్థానికంగా కొందరు ప్రజలు స్వచ్ఛందంగా ఇసుక లారీలను నిలుపుదల చేసి అధికారులకు పట్టించిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో తాజాగా ఆదివారం రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున లారీలు తర్లుతున్న వైనంపై నిర్వాహకులను నిలదీసే క్రమంలో నిర్వాహకులకు సంబంధించిన తాత్కాలిక గుడిసె దగ్ధమైన సంఘటన వెలుగు చూసింది. హుటాహుటిన స్పందించిన బిచ్కుంద పోలీసులు గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసు బందోబస్త ఏర్పాటు చేసి సామర్థ్యానికి మించి ఎలాంటి వేబిళ్ళు లేకుండా రాత్రి వేళల్లో తర్లాడానికి సిద్ధంగా ఉన్న లారీలను హుటాహుటిన క్లియర్ చేస్తూ రహస్యంగా వీడియోలను రికార్డు చేస్తూ సదరు ఆందోళనలో ఉన్నటువంటి వ్యక్తులను టార్గెట్ చేసేలా ఆ మరుసటి రోజు గ్రామానికి చెందిన పలువురిని స్టేషన్కు పిలిపించి ఘటన తీరుపై ఆరా తీస్తున్న క్రమంలో అధికారికంగా ఏం జరుగుతోందన్న సమాచారం పోలీసు అధికారులు వెల్లడించకపోవడం ఏంటన్న సందేహాలు నివృత్తి అవుతున్నాయి. సదరు రహస్య వీడియోలు ఎవరు తీశారు ఎందుకు తీశారు తీయాల్సిన సందర్భం ఏముందన్న వివరాలు గోప్యంగా ఉంచి మరి నిర్వాహకులకు సహకరించేలా పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్న లారీలను అదుపులోకి ఉంచాల్సింది పోయి అక్రమార్కులు దారి చూపేలా వ్యవహరించి అత్యుత్సాహం చూపిన స్థానిక ఎస్సై కనీసం పత్రిక సమాచారం కోసమైనా పోలీసు శాఖ తరపున సమాచారం వెల్లడించాల్సి ఉన్నప్పటికీ తదుపరి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం గమనించదగ్గ విషయం. గ్రామంలోని ఈ అక్రమ ఇసుక రవాణా ను అడ్డుకుంటున్న వారిని టార్గెట్ చేసే తరహాలో వారు మునుముందు ఎలాంటి అడ్డుపడే చర్యలకు పూనుకోకుండా వారిపైనే అధికారులు ప్రత్యేక దృష్టితో వ్యవహరిస్తూ ఈ విషయాన్ని బయటకు రాకుండా చేస్తున్నారన్న వాదనలు వినవస్తున్నాయి. ఇకనైనా జిల్లా స్థాయి పోలీస్ యంత్రాంగం జిల్లా ఎస్పీ సింధు శర్మ ఈ ఘటన పై ప్రత్యేక శ్రద్ధ చూపి పూర్వపరాలపై విచారణ చేసి బాధ్యులపై క ఠిన చర్యలు తీసుకునేలా అక్రమ ఇసుక రవాణా ఇక నుండి కొనసాగకుండా రోడ్లపై భారీ వాహనాలు నిలుపుదల చేయకుండా గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి : బిజెపి



**బిక్కనూర్, జూలై 09, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో శివప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, వెంటనే రైతులకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులకు రెండు లక్షల వ్యవసాయ రుణాన్ని భేషరతుగా మాఫీ చేయాలన్నారు. రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు సందుగారి గారి జైపాల్ రెడ్డి, రెడ్డి గారి రమేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్లా రాజయ్య, బసవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చిన్నోల శంకర్, సాయి రెడ్డి, ఆనంద్,అరిగె నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రీపల్స్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని

## స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో విద్యార్థి సంఘాల ఫిర్యాదు

- విద్యాశాఖ నుంచి షిఫ్టింగ్ అనుమతులు లేకుండానే వేరేచోట విద్యాబోధన
- జీ.వో నెం 91 కూ విరుద్ధంగా పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అధిక ధరలకు అమ్మకాలు
- కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేత





**బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూలై 9**

మండల కేంద్రంలో ఉన్న రీపల్స్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహారిస్తు విద్యార్థుల తల్లీ,తండ్రుల దెగ్గర నుంచి అధికా పిజులు వాసులు చేస్తున్నారని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్బంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ., రీపల్స్ ప్రైవేట్ స్కూళల్లో అర్హులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన కొనసాగించడం లేదంటూ, కేవలం ఇంటర్, డిగ్రీ పాస్ పేయిల్ అయిన వారితోనే విద్యాబోధన కొనసాగిస్తున్నారని వారు పేర్కొన్నారు. మరియు జీ.వో నెం 91 కు విరుద్ధంగా ఈ పాఠశాలలో అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, టై, బెల్ట్ విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ పాఠశాలలో పిల్లలు ఆడుకోవడానికి అరకొరగా ఆట స్థలాలు ఉన్నాయని, ఫైర్ సేఫ్టీలు ఏమాత్రం లేవని వారు అన్నారు.మరియు పాఠశాలలు ప్రారంభం అయి నేల కూడ గడవక ముందే ఎగ్జామ్స్ పీజులు,గేమ్స్ పీజులు,స్పెషల్ తరగతులు దీనికి తోడు బస్సుల పీజులు అంటూ విద్యార్థుల తల్లీ,తండ్రుల నుండి అధిక పీజులు వసులు చేస్తున్నారని తెలిపారు.వెంటనే సదరు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై మండల విద్యాధికారి, జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. చర్యలు తీసుకోని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు

# మైనారిటీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే





**ఎల్లారెడ్డి, జూలై 9, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మైనార్టీ గురుకుల పాఠశాల ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాలలో జరుగుతున్న బోధన తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో నెలకొన్న పారిశుద్ధ్య నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు పాఠశాల ఆవరణను విద్యార్థుల తరగతి గదులను శుభ్రంగా ఉంచాలన్నారు. ఆహారం పట్ల తాజా కూరగాయలు, పండ్లు, పోషకాహారాలను అందించాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన సహించబోమన్నారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిక పరిశీలించగా సంతకాలు చేసి పాఠశాలలో లేని ఉపాధ్యాయుల పట్ల ప్రిన్సిపాల్ పద్మ సుధాకర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరొకసారి ఇదే పునరావృతం అయితే సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు. ఆయన వెంట ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు సొసైటీ డైరక్టర్ నాగం గోపి కృష్ణ, మండల అధ్యక్షుడు కురమ సాయిబాబా, ఎన్ ఎస్ యు ఐ మండల నాయకుడు నాగం శ్రీనివాస్, చెన్న లక్ష్మణ్, అరిఫ్, కుడుములు సత్యం, వినోద్ గౌడ్ తో పాటు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాన్ షాపులపై పోలీసుల దాడి. గుట్కా పొగాకు ఉత్పత్తుల స్వాధీనం

**లింగంపేట్, జూలై 09, సూర్య మేజర్ న్యూస్**

పాన్ షాప్ లపై లింగంపేట్ పోలీసుల దాడి చేసి గుట్కా పాన్ మసాలా స్వాధీనం చేసుకున్నారు. మాదకద్రవ్యాలు అమ్మిన వ్యక్తులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని లింగంపేట్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి పాన్ షాప్ యజమానులకు హెచ్చరించారు. మండల కేంద్రంలోని పాన్ షాప్ లపై మంగళవారం దాడి చేసి మత్తు పదార్థాలైన గుట్కా పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మంగళవారం మండల కేంద్రంలోని రెండు పాన్ షాప్ లపై దాడి చేయగా ఒక పాన్ షాప్ లో ఎంసి ప్రీమియం ఒక ప్యాకెట్,రాజ్ నివాస్ రెండు ప్యాకెట్లు,జాల రెండు ప్యాకెట్లు, 32 సాచెట్లు, విమల్ పాన్ మసాలా 1 ప్యాకెట్, మెరాజ్ 15 సాచెట్లు, వివో 1, ఐదు ప్యాకెట్లు, సోలార్ 11, ఎస్సార్ 11 ప్యాకెట్లు, అంబర్ 15 సాచెట్లు లభించగా, ఇంకో పాన్ షాప్ లో సూపర్ సైకిల్ మిక్చర్ 1 ప్యాకెట్, సోంపు జర్దా 5 చిన్న ప్యాకెట్లు, సోలార్ మొత్తం 12, మాణిక్యం 15 సాచెట్లు, చైనీ 1 ప్యాకెట్ లభించినట్లు పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యములో ఉచిత కంటి వైద్య శిబిరం.

**బీర్కూర్, సూర్య మేజర్ న్యూస్, జూలై 9**

లయన్స్ క్లబ్ బీర్కూరు వారి ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం జరిగే ఐ క్యాంపులో భాగంగా బీర్కూరు మండలంలోని దామరంచ గ్రామంలో, లయన్స్ భవన్ బీర్కూర్ ఐ క్యాంప్ సెంటర్లో ఐ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. దాదాపుగా 60 మంది కంటి రోగులను పరిశీలించి ముగ్గురు పేషంట్లని ఐఓఎల్ సర్జరీలకు బోధన్ ఐ హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు మేకల గాలయ్య, కోశాధికారి డాక్టర్ రమేష్ సితాలే, సీనియర్ లయన్స్ కొత్తూరు సంతోష్ కుమార్ గుప్తా, మన్నెం కిషోర్, పెండ్యాల రమేష్, గాండ్ల సాయికృష్ణ మరియు వైద్య బృందం పాల్గొనడం జరిగింది.



# బకాయి వేతనాలు చెల్లించాలని

## గుత్ప అలీ సాగర్ ఎత్తిపోతల కార్మికుల నిరసన.

**ఎడపల్లి, జూలై 9, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో గల గుత్ప అలిసాగర్ ఎత్తిపోతల పంప్ హౌస్ ముందు సీఐటీయు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ., గుత్ప అలిసాగర్ ఎత్తిపోతల పంప్ హౌస్ ల వద్ద విధులు నిర్వహించే కార్మికులకు సదరు కాంట్రాక్టర్ గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, గత కొన్ని సంవత్సరాలుగా సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని, ఈ విధానం వల్ల కార్మికుల కుటుంబాలు ఎన్నో ఆర్థిక సమస్యలు ఎదుర్కుంటున్నారని, ఈ విషయమై సంబంధిత ఉన్నత అధికారులకు విన్నవించుకున్న ఈ సమస్యలపై చొరవ చూపడం లేదని, ఇకనైనా సదరు కాంట్రాక్టర్ మరియు సంబంధిత అధికారులు చొరవ చూపి వేతనాలు వెంటనే చెల్లిచాలని లేని యెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.




# గ్రామ పంచాయతీ కార్మికులకు

## బకాయి వేతనాలు చెల్లించాలి.

**ఎడపల్లి, జులై 9, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్ మాట్లాడుతూ., పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, అలాగే గత 6 నెలలుగా చెల్లించాల్సిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ జీపీ సిబ్బంది నేటి నుండి సమ్మె చేపడుతున్నట్లు, అదే విధంగా తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపాలని, ఇది వరకే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందని, ఆ సమయంలో ఉన్నత అధికారులు ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేరని, త్వరలోనే పారిశుధ్య కార్మికుల సమస్యలు తీర్చని యెడల పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు.

# స్కూల్ బస్సు డ్రైవర్లకు నేడు అవగాహన కార్యక్రమం

## రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి.

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 09**

కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన బస్సు డ్రైవర్లకు మరియు యజమాన్యాలకు బుధవారం రోజున ప్రత్యేక అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని ఆర్టీవో తెలిపారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నట్లు రవాణా శాఖ అధికారి తెలిపారు. సకాలంలో పాఠశాలల బస్సు డ్రైవరు మరియు యాజమాన్యాలు కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాల్సిందిగా అయన సూచించారు.




# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

**భిక్కనూర్, జూలై 09, సూర్య మేజర్ న్యూస్:**

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని, ఆ పార్టీ రాష్ట్ర యూత్ ప్రతినిధి గంప శశాంక్ చెప్పారు. మంగళవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు శ్రీకాంత్ ఇటీవల ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురి కావడంతో గంప శశాంక్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంప శశాంక్ మాట్లాడుతూ పార్టీ నాయకులుకు ఏ ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ఆయన చెప్పారు.



ఈ కార్యక్రమంలో పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బుర్రి రంజిత్ వర్మ, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# 20వ వార్డు ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్.

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జులై 09**

కామారెడ్డి పట్టణంలోని 20వ వార్డు ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ., డ్రై కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, కామారెడ్డి పట్టణ ప్రజలందరూ ఎప్పటికప్పుడు ఇంటి బయట ఉ ండే కుండ్ల నీళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ వాసులకు హెచ్చరించారు. అలాగే మురికి కాలువలను రోడ్లను, పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. మాస్ క్లీనింగ్ కూడా పెట్టడం జరుగుతుందని చైర్పర్సన్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డ్ కౌన్సిలర్ తాయాబ సుల్తానా అంజాద్, పాత శివ కృష్ణమూర్తి, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలి: ప్రత్యేక అధికారి



బిక్కనూర్, జూలై 09, సూర్య మెజర్ న్యూస్

ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి రజిత తెలిపారు. మంగళవారం మండలంలోని లక్ష్మీ దేవునిపల్లి, అంతంపల్లి, పెద్ద మల్లారెడ్డి, భిక్కనూర్, గ్రామాలలో మొక్కలను నాటి పంపిణీ చేశారు. అలాగే గ్రామాలలోని అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలించారు. అనంతరం రెండో విడత విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు కుట్టు కేంద్రాలను పర్యవేక్షించి విద్యార్థులకు దుస్తులు త్వరగా అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏపీవో రాధిక, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శించిన ఎమ్మెల్యే

**ఎల్లారెడ్డి, జూలై 9, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ బాలాజీ నగర్ తండాలో ఈనెల మూడవ తేదీన రుదావత్ కమల పాము కాటుతో మృతి చెందడంతో మంగళవారం ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వారి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహ కారాలతో అండగా ఉంటామని మనో ధైరం కల్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, కుడుముల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సంతోష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా ఆశమోల్ల, నాయకులు సాయిబాబా గౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

